



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
జనవరి 16, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## పతంగులు ఎగురవేస్తూ వేర్వేరు ప్రాంతాల్లో నలుగురి మృతి

మాంజా తగిలి పలువురికి గాయాలు

## ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధం!

ఉత్తర భారతంలోని సరిహద్దుల్లో పరిస్థితి సాధారణమే: ఆర్మీ చీఫ్

పుణెలో ఘనంగా 77వ ఆర్మీ డే



### ఆరెస్సెస్ భావజాలంతో ప్రజల్లోకి వెళ్లడానికి

# బీఆర్ఎస్ యత్నం

కాంగ్రెస్‌పై బీజేపీ చేసే ఆరోపణలే ఆ పార్టీ తెలంగాణలో చేస్తోంది

ఆరెస్సెసతో కాంగ్రెసది సిద్ధాంతపరమైన వైరుధ్యం

సంఘ్‌కు, స్వాతంత్ర్య పోరాటానికి అసలు సంబంధమే లేదు


స్వాతంత్ర్య పోరాటాన్ని వక్రీకరించిన భాగవత్‌పై చర్యలుండాలి

మోదీ.. భాగవత్ వైపా? స్వాతంత్ర్య సమరయోధుల వైపా?

కాంగ్రెస్ కొత్త కార్యాలయం దేశ ప్రయోజనాలకు వేదిక కానుంది

బీఆర్ఎస్ నుంచి మేం నేర్చుకోవాల్సింది ఏమీ లేదు: రేవంత్‌రెడ్డి

కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీఎం



న్యూఢిల్లీ, జనవరి 15 : బీఆర్ఎస్ పార్టీ 'బీఆరెస్సెస'గా మారిందని, ఆరెస్సెస్ భావజాలంతో ప్రజల్లోకి వెళ్లేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెసకు వ్యతిరేకంగా బీజేపీ ఏ ఆరోపణలు చేస్తోందో.. తెలంగాణలో బీఆర్ఎస్ కూడా అవే ఆరోపణలు చేస్తోందన్నారు. బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ చెప్పినట్లు ఆరెస్సెస్‌తో కాంగ్రెసది సిద్ధాంతపరమైన వైరుధ్యమని చెప్పారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆరెస్సెస్ ఏనాడూ, ఎలాంటి పోరాటం చేయలేదని, ఆ సంస్థలోని వ్యక్తులు ఎలాంటి త్యాగాలు చేయలేదని విమర్శించారు. స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రశంసించేందుకు, ప్రజలకు చెప్పేందుకు ఆరెస్సెస్ సిద్ధంగా లేదని, స్వాతంత్ర్య పోరాటాన్ని వక్రీకరించడమే వాళ్ల వాస్తవ సిద్ధాంతమని విమర్శించారు. ఆర్ఎసఎస్ చీఫ్

(మిగతా 2వ పేజీలో)



# ప్రతి ఇల్లు, గ్రామం ఆనందంగా ఉండాలి

అందుకోసమే స్వర్ణాంధ్ర విజన్-2047

సంక్రాంతికి సొంతూళ్లకు రావడం మంచి సంప్రదాయం

అన్ని వర్గాల అభివృద్ధికి సూపర్ సిక్స్: బాబు

తిరుపతి, జనవరి 15 : సంక్రాంతి పండుగ జరుపుకోవడానికి ప్రజలు తమ సొంత గ్రామాలకు వస్తున్నారని, ఇదొక మంచి సంప్రదాయమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ప్రతి ఇల్లు, ప్రతి గ్రామం ఆనందంగా ఉండాలనే లక్ష్యంతో స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్-2047ని రూపొందిం చామని తెలిపారు. పండుగ జరుపుకోవడానికి కుటుంబ సభ్యులు, సన్నిహిత బంధువులతో కలసి తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని తన స్వగ్రామం నారావారిపల్లెకు ఈ నెల 12న వచ్చిన ఆయన సోమ, మంగళవారాలు అక్కడ గడిపారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. శంకుస్థాపనలు కూడా చేశారు. మంగళవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడారు. సమైక్యాంధ్ర సీఎంగా ఉన్నపుడు తానిచ్చిన విజన్-2020 కారణంగానే తెలంగాణ ఇప్పుడు దేశంలోనే అధిక తలసరి ఆదాయం పొందుతోందని గుర్తు చేశారు. ప్రపంచం మొత్తమ్మీద తెలుగువారు ఎక్కువ తలసరి ఆదాయం సంపాదిస్తున్నారని, అదే సమయంలో ప్రపంచంలో గొప్ప పెట్టుబడిదారులుగానూ ఎదుగుతున్నారని చెప్పారు. సంపన్న, ఆరోగ్య, ఆనంద సమాజం కోసం విజన్-2047 తెచ్చామని.. ఆ దిశగా తమ ప్రభుత్వం కష్టపడి పనిచేస్తోందని వివరించారు. 'అన్ని వర్గాలను అభివృద్ధి పరిచేందుకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాం. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో సామాజిక పెన్షన్లను రూ.4వేలు, రూ.6 వేలు, రూ.10 వేలు, రూ.15 వేలకు పెంచి ఇస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి పెన్షన్ల కోసం ఏటా రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఐవీఆర్ఎస్ టెక్నాలజీ ఉపయోగించి ఫీడ్‌బ్యాక్ పరిశీలిస్తే దేశం మొత్తమ్మీద ఏపీలోనే సంతృప్తికరంగా పెన్షన్ విధానం అమలవుతోంది. 199 అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు రూ.5కే భోజనం అందిస్తున్నాం. భవిష్యత్‌లో ప్రతి నియోజకవర్గంలో ఒక క్యాంటీన్

(మిగతా 2వ పేజీలో)

# పసుపు రైతులకు మంచి రోజులు

బండి సంజయ్, అర్వింద్ పట్టుబట్టి బోర్డు సాధించారు: గోయెల్

నిజామాబాద్‌లో పసుపు బోర్డును వర్చువల్‌గా ప్రారంభించిన కేంద్ర మంత్రి





# నేడు ఈడీ ముందుకు మాజీ మంత్రి కేటీఆర్

ఫార్ములా-ఈ కారు రేసు కేసులో విచారణ

జోక్యానికి సుప్రీం నిరాకరణతో పార్టీలో గుబులు

న్యాయవాదులతో వస్తానన్నట్లుగా కేటీఆర్ సమాచారం ఇవ్వలేదన్న ఈడీ

హైదరాబాద్, జనవరి 15 : ఫార్ములా-ఈ కారు రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు విచారణకు హాజరు కానున్నారు. ఇదే కేసులో ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి, నాటి పురపాలక శాఖ ప్రత్యేక కార్యదర్శి అర్వింద్‌కుమార్, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ అధికారులు ఇప్పటికే ప్రశ్నించారు. అయితే ఏ1గా ఉన్న కేటీఆర్‌ను

(మిగతా 2వ పేజీలో)

# తిరుమలలో ప్రణయకలహోత్సవం



తిరుమల, జనవరి15 : తిరుమల క్షేత్రంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన ప్రణయ కలహోత్సవం కనువిందు చేసింది. స్వామి అమ్మవార్ల మధ్య కలహ శృంగార భరితమైన సన్నివేశాలు భక్తులకు ఆనందాన్ని పంచాయి. ఏటా వైకుంఠ ఏకాదశికి ఆరోరోజు, అధ్యయనోత్సవం 17వ రోజు తిరుమలలో ప్రణయ కలహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా సాయంత్రం 4 గంటలకు మలయప్పస్వామి పల్లకీ ఎక్కి మహాప్రదక్షిణ మార్గంలో స్వామి పుష్కరిణి వద్దకు వచ్చారు. ఇంతలో అమ్మవార్లు చెరో పల్లకీపై అప్రదక్షిణంగా స్వామికి ఎదురుగా వచ్చి నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరపున జీయంగార్లు పూల చెండ్లను స్వామిపై విసరడం.. వాటికి స్వామి బెదిరినట్టుగా వెనుకకు పారిపోయి మళ్లీ ముందుకు రావడం

(మిగతా 2వ పేజీలో)

# ఇలపై ఇంద్రధనుస్సులు విరిసినట్లు..
# నింగిలోని చుక్కలన్నీ తాజ్ పూర్ గ్రామం నేలపై వాలినట్లు

### పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు చీర అందించిన డా. ర్యాకల శ్రీనివాస్-సంతోష







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి జిల్లా భువనగిరి మండలం, తాజ్ పూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్-గ్రామ ఉప సర్పంచ్ ర్యాకల సంతోష దంపతులు కనుమ పండుగ సందర్భంగా గ్రామంలోఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో అనేక మంది మహిళా పాల్గొన్నారు, గ్రామీణ మహిళలు సహజంగా ఉన్న ప్రతిభను ప్రదర్శించి అందమైన, రంగురంగుల ముగ్గులు ఆకట్టుకున్నాయి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాన్ని రంగురంగులతో ముగ్గులతో తీర్చిదిద్దారు, కెసిఆర్ చిత్రపటం ముగ్గులను ప్రజలు ఆసక్తిగా తిలకించారు, 'సంక్రాంతి ముగ్గుల పోటీల'లకు అనూహ్య స్పందన లభించింది. భారీ సంఖ్యలో మహిళలు హాజరై ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ముగ్గులు వేయడం మన సంస్కృతిలో ఒక భాగమన్నారు. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా మహిళలకు సంప్రదాయ ముగ్గుల పోటీలలో పాల్గొనడం సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లో క్రికెట్ టోర్నమెంట్, కానీ వివిధ కార్యక్రమాలను చేస్తూ గ్రామ ప్రజల్లో చైతన్యం కోసం, ఈ అవకాశాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ఒక చీరను అందించారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ -సంతోష దంపతులు ఈ కార్యక్రమంలో మాజీ బొమ్మరపు సురేష్, పల్లెపాటి బాలమణి, గంజి సందీప్ కుమార్, వరిగంటి రమేష్ గౌడ్, బొమ్మరపు బాలరాజ్, ఎస్ కే యాకూబ్, ఎస్.కె హైమద్, గ్రామపంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్లు, స్థానిక విలేకరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# పసుపు రైతులకు మంచి రోజులు

నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు శుభ పరిణామమని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయెల్ అన్నారు. బోర్డు ఏర్పాటుతో పసుపు రైతులకు మంచి రోజులు వచ్చాయని.. ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. మంగళవారం ఢిల్లీలోని వాణిజ్యభవన్ నుంచి గోయెల్ పసుపు బోర్డు కార్యకలాపాలను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కేంద్రమంత్రి తో బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్, కరీంనగర్ నుంచి వర్చువల్‌గా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోయెల్ మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి సంజయ్, ఎంపీ అర్వింద్ కోరిక మేరకు సంక్రాంతి రోజున పసుపు బోర్డును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బోర్డు ఏర్పాటు కోసం బండి సంజయ్, అర్వింద్ తీవ్ర ప్రయత్నాలు చేసి విజయం సాధించారన్నారు. కుంభమేళా రోజున బోర్డు ఏర్పాటు చేయడం రైతులకు కలిసి వస్తుందని పేర్కొ న్నారు. ఏపీ, తెలంగాణలో నాణ్యమైన పసుపును సాగు చేస్తున్నారని.. అందుకే పసుపు బోర్డును ఇక్క డ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటుతో పరిశోధనలు జరుగుతాయని.. కొత్త వంగడాలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. పసుపు ఉత్పత్తిలోనూ నాణ్యత పెరుగుతుందని.. సరైన గిట్టుబాటు కూడా వస్తుందని ఆయన చెప్పారు.

**మోదీతోనే రైతులకు మేలు: సంజయ్**

రైతుల కోసం పనిచేసే ప్రభుత్వం ఏదైనా ఉంటే అది మోదీ ప్రభుత్వమేనని.. సంక్రాంతి రోజున పసుపు బోర్డు ఏర్పాటుతో మోదీ రైతులకు మేలు చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. నిజామాబాద్ ఎంపీలుగా గతంలో చాలా మంది పనిచేసినా అర్వింద్ ఒక్కరే బాండ్ పేపర్ మీద రాసిచ్చిన తన హామీని నెరవేర్చుకున్నారని చెప్పారు. బోర్డు ఏర్పాటు వల్ల రైతులకు మెరుగైన ధర లభిస్తుందని ఎంపీ అర్వింద్ అన్నారు. లక్షలాది మంది పసుపు రైతుల కల నెరవేర్చిన ప్రధాని మోదీకి పాదాభివందనాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

**స్వాగతిస్తున్నాం: జీవన్ రెడ్డి**

నిజామాబాద్‌లో చక్కెర కర్మాగారాన్ని పునరుద్ధరించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉమ్మడి నిజామాబాద్ ప్రాంతంలో పసుపు పంట బాగా పండుతున్నందున పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నామన్నారు. రైతుల రెండు దశాబ్దాల పోరాటం ఫలించిందని హర్షం వ్యక్తం చేశారు. 2022లో కేంద్రం పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ప్రధానికి లేఖ రాసినట్టు గుర్తు చేశారు. కాగా,



సంప్రదాయ, పాత పద్ధతుల్లో పసుపు రైతులు వ్యవసాయం చేయటంవల్ల ఇబ్బందులు పడుతున్నారని, పెట్టుబడి ఖర్చులు తగ్గించేందుకు, కూలీల కొరతను అధిగమించేందుకు ఆధునిక యంత్రాలు, పనిముట్లు రాయితీపై సరఫరా చేయాలని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి.. వ్యవసాయ మంత్రి తుమ్మలకు బుధవారం లేఖ రాశారు.

**రైతులకు మేలు: చిన్నారెడ్డి**

పసుపు బోర్డును నిజామాబాద్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం హర్షణీయమని, పసుపు బోర్డు ద్వారా రైతులకు మేలు జరుగుతుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి అన్నారు. బోర్డు ఏర్పాటు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి బుధవారం ఓ ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.



## ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధం!
## ఉత్తర భారతంలోని సరిహద్దుల్లో పరిస్థితి సాధారణమే: ఆర్మీ చీఫ్
### పుణెలో ఘనంగా 77వ ఆర్మీ డే

పుణె, జనవరి 15: దేశ సరిహద్దు వెంబడి ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనే సమర్థత మనకుందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు. ఉత్తర భారతంలోని సరిహద్దుల్లో పరిస్థితి సున్నితమైనప్పటికీ ప్రస్తుతం సాధారణంగానే ఉందని పేర్కొన్నారు. పుణెలోని ఆర్మీ సదరన్ కమాండ్‌కు చెందిన బాంబే ఇంజనీరింగ్ గ్రూప్ అండ్ సెంటర్‌లో బుధవారం ఆర్మీ డే పరేడ్ ఘనంగా జరిగింది. ఈ వేడుకలలో ద్వివేది మాట్లాడారు. నియంత్రణ రేఖ వెంబడి కాల్పుల విరమణ కొనసాగుతోందని, అయితే చొరబాటు ప్రయత్నాలూ జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. ఆర్మీ డే వేడుకలను తొలిసారి పుణెలో నిర్వహిస్తున్నామని, ఇది కూడా ప్రాముఖ్యత కలిగిన అంశమని, ఇకపై చిన్న నగరాల్లో వేడుకలను నిర్వహిస్తామన్నారు.

**వీర జవాన్‌కు గ్యాలంటరీ అవార్డు**

విధి నిర్వహణలో మృతిచెందిన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్కాపూర్‌కు చెందిన జవాన్ అనిల్‌కుమార్(30)కు కేంద్రం ప్రకటించిన గ్యాలంటరీ అవార్డును ఆయన సతీమణి సౌజన్యకు అందజేశారు. పుణెలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్మీ చీఫ్ చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు. 2023 మే 4న జమ్మూకశ్మీర్‌లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో అనిల్ మృతి చెందారు.

## పతంగులు ఎగురవేస్తూ వేర్వేరు ప్రాంతాల్లో నలుగురి మృతి
### మాంజా తగిలి పలువురికి గాయాలు

సరదాల సంక్రాంతి కొన్ని కుటుంబాలకు విషాదాన్ని మిగిల్చింది. పతంగులు, మాంజాలు యమపాశాలుగా మారి నలుగురిని పొట్టనబెట్టుకోగా.. పలువురు మెడ భాగాల్లో మాంజా కోసుకుని, తీవ్ర గాయాలపాలయ్యారు. పోలీసుల కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లా మద్నూర్‌కు చెందిన చింతల్‌వార్ మాధవరావు(60) ఏడాదిగా మెహిదీపట్నం మార్కండేయనగర్‌లో ఉంటున్నారు. తాము అద్దెకుంటున్న భవనం నాలుగో అంతస్తు పైన కొందరు యువకులు సంక్రాంతి సందర్భంగా గాలిపటాలను ఎగురవేస్తుండగా.. చూడడానికి వెళ్లారు. గాలిపటాలను చూస్తూ.. కిందపడ్డారు. తీవ్ర గాయాలపాలైన మాధవరావును ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతిచెందారు. జిల్లెలగూడ మిథిలానగర్‌కు చెందిన బీజేపీ నేత కె.మహేశ్‌యాదవ్(39) మంగళవారం సాయంత్రం ఇంటిపైన గాలిపటం ఎగురవేస్తూ.. ప్రమాదవశాత్తు కిందపడ్డారు. తలకు తీవ్ర గాయాలవ్వడంతో అక్కడికక్కడే మృతిచెందారు. యాదాద్రి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోలుకు చెందిన జూపల్లి నరేందర్(48) మంగళవారం తన సోదరుడి డాబాపై పతంగి ఎగురవేస్తూ.. ప్రమాదవశాత్తు కిందపడ్డారు. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని గుల్జార్ మార్కెట్‌కు చెందిన హుజైఫ్(10) అనే బాలుడు బుధవారం భవనంపై గాలిపటం ఎగురవేస్తూ ప్రమాదశాత్తు కింద పడ్డాడు. ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. లంగర్‌హౌస్ ట్రాఫిక్ పోలీసస్టేషన్ కానిస్టేబుల్ ఏర్పుల బాలరాజు మంగళవారం బైక్‌పై నారాయణగూడ ఫ్లైఓవర్ పైనుంచి వెళ్తుండగా.. మెడకు మాంజా తగిలి తీవ్రగాయాలపాలయ్యారు. హైదరాబాద్ పాతనగరంలోని లలిత్‌బాగ్‌కు చెందిన ఎస్.రామచంద్రన్ విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గాలిపటాన్ని తీసుకునే ప్రయత్నంలో విద్యుదాఘాతానికి గురయ్యాడు. 50% కాలినగాయాలతో ఆయన పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. యాదగిరిగుట్ట మండలం గోధుమకుంటలో నారాయణ, ఆయన భార్య వీరమణి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా.. మాంజా తగిలి గాయాలపాలయ్యారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సైలాని బాబాకాలనీకి చెందిన జావేద్ అనే యువకుడు బైక్‌పై వెళ్తుండగా.. చైనా మాంజా తగిలి మెడపై తీవ్ర గాయాలయ్యాయి. కత్తితో కోసినట్లు మెడ తెగడంతో.. 30 కుట్లు వేసినట్లు వైద్యులు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలంలో డబ్బా రఘు అనే బాలుడి మెడకు చైనా మాంజ చుట్టుకుని తీవ్ర గాయమైంది. ఇదే జిల్లాలో మోర్తాడ్ మండలం తిమ్మాపూర్‌లో గుజ్జేటి ప్రవీణ్, నవీపేటలోని సుభాషనగర్ కాలనీకి చెందిన అద్నాన్, భద్రాద్రి జిల్లా చుంచుపల్లిలో ముగ్గురు, కొత్తగూడంలో ఒకరు, విద్యానగర్ కాలనీ వద్ద దంపతులు ద్విచక్రవాహనాలపై వెళ్తుండగా.. మాంజా తగిలి గాయాలపాలయ్యారు.

## గాంధీ ఆసుపత్రి అసిస్టెంట్ సూపరిండెంట్ డా.సునిల్‌కు మాతృ వియోగం



సికింద్రాబాద్, జనవరి 15.... సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి అసిస్టెంట్ సూపరిండెంట్ డాక్టర్ కీర్తి సునీల్ కుమార్ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. డా. సునిల్ మాతృమూర్తి కీర్తి అన్నమ్మ (93) రాత్రి కన్నుమూశారు. ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో గాంధీలో చికిత్సపొందుతూ తుది శ్వాస విడిచారు. కీర్తి అన్నమ్మ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్లో పనిచేసి పదవి విరమణ పొందారు. ఆమె మరణ వార్తను విషయం తెలుసుకున్న పలువురు డాక్టర్లు, స్థానికులు లాలాపేట్లో ఉండే డాక్టర్ సునిల్ ఇంటికి చేరుకొని కీర్తి అన్నమ్మ బౌతిక కాయం వద్ద నివాళు లర్పించారు. ఆమె మరణం పట్ల పలువురు తీవ్ర సంతాపం తెలిపి డా. సునిల్ కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలిపారు.

## ప్రతి ఇల్లు, గ్రామం ఆనందంగా ఉండాలి

ఏర్పాటు చేస్తాం. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఏడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.996 కోట్ల బకాయిలు చెల్లించాం. ఉద్యోగులు, పోలీసులు, చిన్న కాంట్రాక్టర్లకు ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న రూ.6,700 కోట్లను పండుగ కానుకగా విడుదల చేశాం. సీఎం రిలీఫ్ ఫండ్ కింద బాధితులకు రూ.125 కోట్లు ఇచ్చాం. ధాన్యం కొనుగోలు పెండింగు బకాయిలు రూ.1,600 కోట్లు విడుదల చేయడంతో పాటు తాజాగా కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటల్లో రూ.6,655 కోట్లు చెల్లించాం. అన్ని వ్యవస్థలనూ గాడిలో పెడుతున్నాం. అందరికీ న్యాయం చేస్తాం' అని స్పష్టం చేశారు. జీవితంలో అభివృద్ధి చెందినవారు, తమ తోటి వారికి సహకారమందించాలని మరోసారి పిలుపిచ్చారు. సమావేశంలో కలెక్టర్ వెంకటేశ్వర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, టీడీపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, శాప్ చైర్మన్ రవినాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చంద్రబాబు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని రాత్రి 7 గంటలకు విజయవాడ బయల్దేరి వెళ్లారు.

**గ్రామదేవతలకు పూజలు.. అమ్మానాన్నకు నివాళులు**

సొంతూరులో మంగళవారం చంద్రబాబు సంక్రాంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పంచెకట్టు కట్టి.. సతీమణి భువనేశ్వరి, కుమారుడు, మంత్రి లోకేశ్, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్, రామ్మూర్తినాయుడి కుటుంబసభ్యులు, నందమూరి రామకృష్ణ, బాలకృష్ణ కుటుంబసభ్యులు తదితరులతో కలిసి గ్రామ దేవత దొడ్డి గంగమ్మకు పూజలు నిర్వహించారు. కులదైవం నాగాలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 11.25 గంటలకు చంద్రబాబు తన తల్లితండ్రులు ఖర్జూరపునాయుడు, అమ్మణమ్మ సమాధులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలను ఆవిష్కరించారు. తర్వాత ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సాయంత్రం 4 గంటలకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లో నారావారిపల్లె క్లస్టర్ గ్రామస్తులతో ముఖాముఖిలో పాల్గొన్నారు.

# నేడు ఈడీ ముందుకు మాజీ మంత్రి కేటీఆర్

ఈడీ ఏం అడగనుంది? విచారణ నేపథ్యంలో ఆయనను కేవలం ప్రశ్నించి ఇంటికి పంపుతారా? లేదంటే.. అరెస్టు చేస్తారా? అన్నదానిపై బీఆర్ఎస్ శ్రేణుల్లో టెన్షన్ నెలకొంది. ఈ కేసులో కేటీఆర్ 9న ఏసీబీ విచారణకు హాజరైన విషయం తెలిసిందే. అయితే ఏసీబీ అధికారుల ప్రశ్నలకు సమాధానాలిచ్చి.. సాయంత్రానికి కేటీఆర్ తిరిగి రావడంతో గులాబీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. కానీ, ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలంటూ కేటీఆర్ హైకోర్టులో వేసిన పిటిషన్‌ను తిరస్కరించడం, దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. జోక్యానికి ధర్మాసనం నిరాకరించడంతో ఎదురుదెబ్బ తగిలినట్లయింది. సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను కూడా కేటీఆర్ తరఫు న్యాయవాదులు వెనక్కి తీసుకోవడంతో.. అసలు ఏం జరగబోతోందన్న ఉత్కంఠ పార్టీ వర్గాల్లో నెలకొంది. పైగా, ఏసీబీ మరోసారి కేటీఆర్‌ను ప్రశ్నించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుండడంతో.. ఈడీ, ఏసీబీ ఎటువంటి చర్యలు తీసుకుంటాయన్న ఆందోళన నెలకొంది. ఈడీ విచారణ తర్వాత అరెస్టు చేస్తారా? ఫార్ములా-ఈ కేసు నుంచి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బయట పడతారా? లేదా? అన్న చర్చ గులాబీ శ్రేణుల్లో జరుగుతోంది. హెచ్ఎండీఏ నిధులను కేటీఆర్ సొంతానికేమీ వాడుకోలేదని, ఫార్ములా-ఈ వ్యవహారంలో అవినీతే జరగలేదని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. ఈ కేసు నుంచి ఆయన బయటపడతారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. విచారణకు న్యాయవాదితో వస్తానంటూ కేటీఆర్ నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని ఈడీ వర్గాలు తెలిపాయి.

**డిస్మిస్ చేయలేదు: బీఆర్ఎస్ లీగల్ సెల్**

కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఆర్‌పై సుప్రీంకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేయలేదని బీఆర్ఎస్ లీగల్ సెల్ ఇన్‌చార్జి సోమ భరత్‌కుమార్ తెలిపారు. న్యాయనిపుణుల సూచన మేరకు పిటిషన్‌ను కేటీఆర్ తరఫు న్యాయవాది వెనక్కి తీసుకున్నారని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిపై దుష్ప్రచారం తగదన్నారు. హైదరాబాద్ ప్రతిష్ఠను పెంచేందుకే కేటీఆర్ ఫార్ములా-ఈ రేసు నిర్వహించారని, కానీ.. ఆయనపై రాజకీయ కక్షతో బూటకపు కేసు పెట్టారని ఆరోపించారు. తమకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని, అందుకే విచారణను కేటీఆర్ ఎప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు. ఫార్ములా-ఈ కారు రేసుకు సంబంధించి ఏసీబీ అధికారులు గతనెలలో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత.. ఆ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేశారు. కేటీఆర్ తదితరులపై ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ)తోపాటు ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా) కింద ఈడీ అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. హెచ్ఎండీఏ జనరల్ ఖాతా నుంచి విదేశీ కంపెనీ అయిన ఫార్ములా-ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈవో)కు రెండు విడతలుగా దాదాపు రూ.46 కోట్లను విదే శీ కరెన్సీ రూపంలో చెల్లించడంపై ఈ దర్యాప్తు జరుగుతోంది. ఈ చెల్లింపులకు సంబంధించిన ఇన్వాయిసలు ఎఫ్ఈవో నుంచి అందిన తర్వాత అర్వింద్‌కుమార్, కేటీఆర్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు తాను ప్రొసీడింగ్ ఆర్డర్ ఇచ్చానని బీఎల్ఎన్ రెడ్డి ఇప్పటికే ఈడీ విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే ఏదైనా విదేశీ కంపెనీకి విదేశీ కరెన్సీలో డబ్బు పంపించాలన్నప్పుడు రిజర్వ్ బ్యాంకు నుంచి అనుమతి పొందాల్సి ఉంటుంది. కానీ, ఇలాంటి అనుమతులేవీ పొందకుండా, క్యాబినెట్ నుంచి, ఆర్థికశాఖ నుంచి అనుమతులు లేకుండా నిధుల బదిలీ జరిగిందనే విషయంలో ఎవరె వరి పాత్ర ఎంత అనే కోణంలో ఈడీ అధికారులు ఇప్పటికే ఒక అవగాహనకు వచ్చినట్లు సమాచారం.

## తిరుమలలో ప్రణయకలహోత్సవం

మూడుసార్లు చేశారు. తన తప్పేమీ లేదని అమ్మవార్లను స్వామివారు ప్రాధేయపడటం వంటి సన్నివేశాలను భక్తులు తన్మయత్వంతో తిలకించారు.

**ఘనంగా పార్వేట ఉత్సవం**

తిరుమలలో బుధవారం శ్రీవారి పార్వేట ఉత్సవం ఘనంగా జరిగింది. శ్రీవారి ఆలయం నుంచి మధ్యాహ్నం మలయప్పస్వామి తిరుచ్చిలో ఊరేగింపుగా పాపవినాశనం మార్గంలోని పార్వేటమండపానికి వేంచేపు చేశారు. వెంట మరో తిరుచ్చిపై శ్రీకృష్ణస్వామినీ వేంచేపు చేశారు. పార్వేట ఉత్సవంలో ప్రధాన ఘట్టమైన వేటకు సంబంధించిన సన్నివేశాలు ఆసక్తికరంగా నిలిచాయి. మలయప్పస్వామి తరుపున కొందరు అర్చకులు, అధికారులు ముందుకు కొంతదూరం పరుగెత్తి మూడుసార్లు ఈటెను విసరడం వంటి సన్నివేశాలను భక్తులు ఆసక్తికరంగా తిలకించారు. తిరుమలలో వైకుంఠద్వార దర్శనాలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. ఐదురోజుల్లో 3,36,873 మంది స్వామి ని.. వైకుంఠ ద్వారాలను దర్శించుకున్నారు. రూ.16.75 కోట్ల హుండీ కానుకలు రాగా, 79,002 మంది తలనీలాలు సమర్పించారు. కాగా, ధనుర్మాసం మంగళవారంతో ముగియడంతో బుధవారం ఉదయం నుంచి తిరుమల శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ తిరిగి ప్రారంభమైంది.

# మిర్యాలగూడలో సంప్రదాయబద్ధంగా సంక్రాంతి, కనుమ పండుగ






మిర్యాలగూడ జనవరి 15:-( వార్త మిర్రర్) నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు ప్రాంతమైన మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలు, వాడల్లో సంప్రదాయబద్ధంగా సంక్రాంతి, కనుమ పండుగను మంగళవారం, బుధవారం జరుపుకున్నారు. జనవరి ఒకటి తెల్లవారుజాము నుండి ఇళ్ల ముంగిట ప్రారంభమైన ముగ్గులు సంక్రాంతి పండుగ నాటికి భారీ ఎత్తున వేశారు. మహిళలు మంగళవారం, బుధవారం తెల్లవారు జాము నుండి పోటీ పడి ముగ్గులు వేశారు. అదేవిధంగా దేవాలయాల్లో పూజలు చేశారు. దేవాలయాలలో మహిళలు, పిల్లలు, రైతులు పూజల్లో పాల్గొన్నారు. రైతులు తమ ఇళ్ల ముంగిట ముగ్గుల మధ్య గొబ్బిళ్ళలో నవధాన్యాలు వేశారు. నియోజకవర్గ ప్రజలకు ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజ్యసింహారెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, ఎన్బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ, రైతు బంధు మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు ప్రజలకు, రైతులకు సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో మన ఊరు- మన ఎమ్మెల్యే వినూత్న కార్యక్రమ పోస్టర్లు ఆవిష్కరణ

**పది కాలాలపాటు గుర్తుండిపోయే అభివృద్ధి చేయడమే లక్ష్యం**

**మిర్యాలగూడ అభివృద్ధి రాష్ట్రానికి దిక్సూచిగా మార్చేందుకు తనతో కలిసి పని చేయాలి**

**ఈశ్వర్ బంధం కార్యక్రమం మహాశివరాత్రి నుంచి తిరిగి మొదలు**

**గ్రామాలలో గ్రూపు రాజకీయాలకు ప్రోత్సహిస్తే సహించేది లేదు**







మిర్యాలగూడ జనవరి 15:- (వార్తమిర్రర్) : పది కాలాల పాటు గుర్తుండిపోయేలా అభివృద్ధి పనులు చేయడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండలం ఆమనగల్లులో శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి మన ఊరు మన ఎమ్మెల్యే అనే వినూత్న కార్యక్రమ పోస్టర్లను ఎమ్మెల్యే బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ అభివృద్ధిలో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని ఆదర్శవంత నియోజకవర్గంగా తీర్చిదిద్ది రాష్ట్రంలోనే దిక్సూచిగా మార్చేందుకు తనతో కలిసి రావాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో చేయవలసిన అభివృద్ధి పనులపై అందరూ సమిష్టిగా పార్టీలకతీతంగా సమావేశమై పనుల ప్రణాళిక తయారు చేయాలని ఆయన కోరారు. 13 నెలల నుంచి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పరిస్థితులను తాను అవగాహన చేసుకున్నానన్నరు. మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారంటీ పథకాలతో పాటు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తన సొంత నిధులు ఖర్చు ఖర్చు చేసి అభివృద్ధి చేసేందుకు మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రకటించారు. గ్రామాల్లో గ్రూపు రాజకీయాలకు ప్రోత్సహిస్తే సహించేది లేదన్నారు నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో పని చేయాలని కోరారు. ఈశ్వరబంధం కార్యక్రమాన్ని మహాశివరాత్రి నుండి తిరిగి మొదలు పెడతానన్నారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డి.స్కైలాబ్ నాయక్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరుమరి కృష్ణయ్య, పగిడి రామలింగ యాదవ్, పొది శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, నామరెడ్డి యాదగిరి రెడ్డి, దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి నాగునాయక్, ఎంపిటిసిల సంఘం ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, డిసిసి ప్రధాన కార్యదర్శి రావు ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

# రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలి




మిర్యాలగూడ జనవరి 15:- (వార్తమిర్రర్) : రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు ఈ నెల 26 నుండి నిధులు విడుదల చేయుచున్నందున లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కోరారు. బుధవారం రాత్రి స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన డివిజన్ స్థాయి అధికారుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 16నుండి 20 వరకు ఫీల్డ్ వెరిఫికేషన్, లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీ చేయాలన్నారు. ప్రజాపాలన గ్రామసభలు ఈ నెల 21నుండి 24వరకు నిర్వహించాలన్నారు. డేటా ఎంట్రీ ఈ నెల 20 నుండి 25 వరకు పూర్తి చేయాలాన్నారు రైతు భరోసా వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు ఎకరానికి రూ.12,000 సహాయం అందించాలి. వ్యవసాయ యోగ్యం కానీ భూములు ఇల్లు లేదా కాలనీలుగా మారిన భూములు, రియల్ ఎస్టేట్, లే అవుట్లు, రోడ్లు, పరిశ్రమలు, గోదాములకు, మైనింగ్లకు, వినియోగిస్తున్న భూములకు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములకు, రాళ్లు రప్పలు గుట్టలతో నిండి సాగుకు అనుకూలంగా లేని భూములకు రైతు భరోసా ఉండదన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో ఆర్ఐ, ఎఇఓ లోకల్ టీంగా గుర్తించిన భూముల జాబితాను గ్రామసభలో ప్రదర్శించి చదివి వినిపించి చర్చించిన తరువాత ఆమోదించేయాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ పథకమునకు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడతలుగా రూ.6000 చొప్పున సంవత్సరానికి రూ.12,000 సహాయం అందించబడుతుందన్నారు. ఈ పథకానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భూమిలేని వ్యవసాయ కుటుంబం జాబ్ కార్డు నమోదు చేసుకున్న కుటుంబానికి 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని దినాలు చేసి ఉండాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించి ముసాయిదా జాబితాను ప్రదర్శించి చదివి వినిపించి తుది జాబితాను ఆమోదించాలన్నారు. కొత్త రేషన్ కార్డ్స్ మండల స్థాయిలో ఎస్ఇఇపి కుల గణన సర్వే ఆధారంగా తయారుచేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల ముసాయిదా జాబితాను క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీలో గ్రామసభలో ప్రదర్శించి చదివి వినిపించి ఆమోదించాలన్నారు. అర్హత కలిగిన ఒకే వ్యక్తి ఒక కుటుంబంలో ఉండే విధంగా చూడాలన్నారు. ఆహార భద్రత కార్డులో మార్పులు చేర్పులు చేయాలన్నారు. ప్రభుత్వ మెమో ప్రకారం విధివిధానాలు వర్తిస్తాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు బిపిఎల్ నిర్మాణానికి ఇంటి స్థలం ఉండాలి, ఇల్లు లేని వారు గుడిసెలు, సెమీ పర్మనెంట్ ఇండ్లు, మట్టి గోడలు ఎసి షీట్స్, పెంకుటిల్లు అద్దె ఇండ్లలో నివసిస్తున్న అర్హులన్నారు. ఆర్సీసీ కప్పు లేనివి ఇటుక గోడలు లేనివి, యువ వితంతువులు, భూమి లేని వ్యవసాయ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు వికలాంగులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బృందాల ద్వారా క్షేత్ర స్థాయి పరిశీలన, లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీ ఈ నెల 16నుండి 20 వరకు చేయాలన్నారు. ప్రజాపాలన గ్రామ సభలు ఈ నెల 21 నుండి 24 వరకు, డేటా ఎంట్రీ 21 నుండి 25 వరకు పూర్తి చేయాలన్నారు. 25న లబ్ధిదారుల జాబితా ఆమోదం చేస్తారని. 25 నాటికి పథకాల నిధులు మంజూరు ఆదేశాలు జారీ, అర్హులకు మాత్రమే పథకాలు అందజేయాలని తెలిపారు. సమావేశంలో డిఎఓ శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్లు ఎన్. హరిబాబు, జవహర్, సురేష్, వరలక్ష్మీ, ఎంపీడీఓలు ఏం. శేషగిరిశర్మ, కృష్ణమూర్తి, మౌసిన్, తదితరులు పాల్గొన్నారు



## తండ్రి సౌదీలో.. కొడుకు ఆసుపత్రిలో..

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 15 : ఉన్న ఊళ్లో కుటుంబ పోషణ భారమై, ఉపాధి కోసం సౌదీ వెళ్లిన ఓ గల్ఫ్ కార్మికుని కుటుంబ దీన గాధ ఇది... జగిత్యాల పట్టణం 29వ వార్డుకు చెందిన కుక్కల చిన్న భీమయ్య ఉపాధి నిమిత్తం సౌదీ వెళ్ళాడు. కాగా వీసా గడువు ముగిసి సౌదీ అరేబియాలోని దమ్మామ్ లో అక్రమ నివాసిగా ఉండి పోయాడు. అతని కుమారుడు సునీల్ బోన్మారో (ఎముకల్లో మూలుగు లోపం) వ్యాధితో బాధ పడుతూ ఆసుపత్రి పాలయ్యాడు. పరీక్షించిన డాక్టర్లు దీనికి పరిష్కారం బోన్మారో మార్పిడి మాత్రమేనని సూచించారు. అయితే కొడుకుకు బోన్మారో మార్పిడి చికిత్సకు దాతగా తండ్రి చిన్న భీమయ్య సిద్ధమవడం తప్ప మరో మార్గం కనిపించలేదు ఆ పేద కుటుంబానికి. దీంతో సౌదీలో చిక్కుకున్న చిన్న భీమయ్యను రప్పించాలని అతని భార్య గంగలక్ష్మి, కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి సహాయంతో సీఎం రేవంత్ రెడ్డికి బుధవారం ఈ మెయిల్ ద్వారా వినతిపత్రం పంపించారు. బోన్మారో దాతగానే కాకుండా, చికిత్సకు కావలసిన డబ్బు కోసం తమ ఇల్లు అమ్మడానికి సైతం భీమయ్య ఇండియాకు రావలసిన అవసరం ఉందని ఆమె అన్నారు. సౌదీలో ఉన్న సామాజిక సేవకులు గాజుల నరేష్ స్థానిక అధికారులతో పాటూ రియాద్ లో ఉన్న ఇండియన్ ఎంబసీతో సమన్వయం చేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి చిన్న భూమయ్య స్వదేశం రావడానికి, కొడుకు సునీల్‌ను కాపాడుకోవడానికి అవసరమైన చికిత్సకు సహకరించాలని గంగ లక్ష్మి కోరింది.




## కాప్రాలో త్రిబుల్ ఆర్ సెంటర్‌ల ఏర్పాటు:డిసి జగన్ తడి పొడి చెత్త పై అవగాహన దూడూ బసవన్నగా సానిటరీ ఇన్స్పెక్టర్

కాప్రా,వార్త మిర్రర్,జనవరి15:స్వచ్ భారత్ స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా త్రిబుల్ ఆర్ సెంటర్లను ఏర్పాటు చేశారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ ఆదేశాల మేరకు ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ మధుసూదన్ ఆదేశాలను అనుసరించి బుధవారం కాప్రా సర్కిల్ లో సం క్రాంతి పండుగను పునస్కరించుకొని తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం వల్ల కలిగే ఫలి తాలను వివరించారు.తడి చెత్తను అనగా కిచెన్ వేస్ట్ కూరగాయల వ్యర్థాలు,పండ్ల వ్యర్థాలు, ఆకుకూరల వ్యర్థాలు మన ఇళ్ల ప్రాంగణాలలో కాలనీ పార్కు స్థలాల్లో ఖాళీ స్థలాల్లో, రూఫ్ గార్డెన్ ప్రాంతాల్లో కంపోస్ట్ గా మార్చుకోవచ్చని తెలిపారు.పొడి చెత్తను అనగా ప్లాస్టిక్ బాటిల్స్,ప్లాస్టిక్ కవర్లు,పాత పుస్తకాలు,న్యూస్ పేపర్లు, ప్లాస్టిక్ వస్తువులను డబ్బులు ఆదా చేసుకునే వనరులుగా మార్చుకోవచ్చని పేర్కొన్నారు.పాత బట్టలు,పాత చెప్పులు, ఎలక్ట్రానిక్ వస్తువులు,మనకు నిరుపయోగంగా ఉన్న వస్తువులను కాప్రా సర్కిల్ మల్లాపూర్ లో ఏర్పాటు చేసిన త్రిబుల్ ఆర్ సెంటర్ కు అందజేయవచ్చని అన్నారు. అవసరమున్న వారు ఈ వస్తువులను తీసుకొని వాడుకోవచ్చని అవసరం లేని వాటిని, అక్కడ చేర్చవచ్చని త్రిబుల్ ఆర్ సెంటర్ల ప్రాముఖ్యతను ప్రజల్లో అవగాహన కలిగించుట కుషాయిగూడ శుభోదయం కాలనీలో,కమల నగర్ ప్రాంతాల్లో డు డు బసవన్న వేషధారణలో కాప్రా శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్,ఎస్.ఎఫ్.ఏ. కే లక్ష్మి, ఇన్చార్జి వరలక్ష్మి పారిశుద్ధ్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## తాటికోల్ లో బొడ్డు రమేష్ గౌడ్ జ్ఞాపకార్థంగా ముగ్గుల పోటీలు

దేవరకొండ జనవరి 15 వార్త మిర్రర్ :::::: మహిళలకు వారిలోని నైపుణ్యతకు ముగ్గుల పోటీలు దోహదపడతాయని కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ అన్నారు. దేవరకొండ మండలం తాటి కోల్ గ్రామంలో బొడ్డు గోపాల్ గౌడ్ సోదరుడు బొడ్డు రమేష్ గౌడ్ జ్ఞాపకార్థంగా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో గ్రామంలోని మహిళలంతా ఎంతో ఆసక్తిగా ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలలో దాదాపుగా 60 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథులుగా తిమ్మాపురం పిఎసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, దేవరకొండ 20వ వార్డు కౌన్సిలర్ కొండ్ర మల్లీశ్వరి శ్రీశైలం యాదవ్ లు హాజరయ్యారు. ఈ ముగ్గుల పోటీలలో ఆసక్తిగా పాల్గొన్న మహిళలలో ప్రథమ విజేత కే.సరిత, ద్వితీయ విజేత వి. త్రివేణి, తృతీయ బహుమతి హెచ్.చంద్రకళ లు గెలుపొందగా గెలుపొందిన వారికి ముఖ్య అతిథులు మొదటి విజేతకు 10,116/- ద్వితీయ విజేతకు 5116/-మూడవ విజేతకు 3116/- రూపాయలతో పాటు చీరలను బహుమతిగా అందజేశారు. ఈ ముగ్గుల పోటీలలో ఐదు కన్సోలేషన్ బహుమతులు 1500/- రూపాయలతో పాటు పోటీలలో ఉన్న ప్రతి ఒక్కరికి చీరలను అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ బొడ్డు రమేష్ గౌడ్, జ్ఞాపకార్థంగా వారి సోదరులు బొడ్డు గోపాల్ గౌడ్ ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని వారు తెలిపారు. మహిళలకు ముగ్గుల పోటీలు ఎంతో ఇష్టమని రంగవల్లులతో ముగ్గులను వెయ్యడం పట్ల మహిళలు ఎంతో ఆసక్తి చూపుతారని వారు అన్నారు. మహిళల్లోని నైపుణ్యతకు ముగ్గుల పోటీలు ఎంతగానో దోహదపడతాయని గ్రామస్థాయి నుండి ఇలాంటి పోటీలలో పాల్గొనే మహిళలకు వారికున్న నైపుణ్యతకు రానున్న రోజులలో మరింత ముందుకు వెళ్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బొడ్డు లక్ష్మయ్య రాజేశ్వరి అమ్మవారు పాషా ఎరుకల అశోక్ బాలరాజు పబ్బు సైదులు భాను ప్రకాష్ ఎరుకల ముత్యాలు జూలూరి శ్రీనయ్య జహద్ ఖాన్ కార్యక్రమ నిర్వాహకులు శ్రీనివాస్ గౌడ్ బొడ్డు మల్లేష్ అబ్దుల్ వ పాలకూర వెంకటేష్ షేక్ సయ్యద్ షేక్ బురాన్ బొడ్డు కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# పొన్నారంలో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

### నిర్వాహకులు
### దొండ సంపత్‌ను అభినందించిన గ్రామస్థులు











మందమర్రి జనవరి 15: వార్త మిర్రర్ ప్రతినిధి : మండలంలోని పొన్నారం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. బుదవారం గ్రామంలోని హనుమాన్ ఆలయం సమీపంలో గ్రామస్థులు దొండ సంపత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పోటీల్లో 52 మంది ఆడపడుచులు పాల్గొని అందమైన ముగ్గులను ప్రదర్శించారు. ముగ్గుల పోటీలతో గ్రామంలో సందడిగా మారి పండగ వాతావరణం నెలకొంది. ఈ పోటీలకు పట్టణానికి చెందిన ప్రముఖులు న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించి నిష్పక్షపాతంగా విజేతలను ఎంపికచేశారు.మొదటి బహుమతి ప్రవళిక, రెండవ బహుమతి రజిత, మూడవ బహుమతి అంజలిలు గెలుచుకున్నారు.విజేతలకు రామకృష్ణపూర్ ఎస్సై రాజశేఖర్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు చేస్తున్న సేవ సంస్థ కార్యక్రమాలను కొనియాడారు.ఇదిలా ఉండగా గ్రామంలో వరుసగా నాలుగవ సారి ముగ్గుల పోటీలు నిర్వహించడం,గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మూడవ సారి సాయంత్రం సమయంలో అల్పాహారం అందజేయడం, పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దేవరకొండలో ఏ-2 హాస్టల్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





దేవరకొండ జనవరి 15 వార్త మిర్రర్: దేవరకొండ పట్టణంలో స్థానిక బంజారా భవన్ లో బుధవారం నాడు దేవరకొండ పట్టణంలోని ఏ-2 వసతిగృహం 2003-04 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా వసతి గృహం వార్డెన్ బాల్ సింగ్ యాదగిరి రామాచారి సల్మాన్ రాజ్ కృష్ణమూర్తి జీవన్ కుమార్ లు ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థులకు అత్యంత కీలకమైనది విద్యనేయని విద్య ద్వారా నేర్చుకున్న పాఠాలు వారి జీవిత మనుగడకు ఎంతో దోహదపడతాయని వారు తెలిపారు. విద్యార్థి దశ నుండే జీవిత యొక్క మూలాలు అలవార్చ్ కావాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని వారు తెలియజేశారు.అనంతరం ఎక్కడ ఎక్కడ స్థిరపడిన వారంతా ఒక చోట చేరి గత అనుభవాలను నెమరు వేసుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరినొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులను పంచుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం విద్యార్థులుగా హాజరైన వారికి పూర్వ విద్యార్థులు శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. వారితోపాటు నిర్వాహకులు సహదేవుడు ప్రేమ్ కుమార్ సైదులు శైలేందర్ నాగరాజు పేర్ల శేఖర్ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలపై ఫిర్యాదు చేస్తున్న రైతు దామోదర్‌రెడ్డి

### కాలుష్య కారక పరిశ్రమలపై,
### పరిశ్రమలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి
### సీఎం వో కార్యాలయం, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి,
### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రెటరీ లకు రైతుల ఫిర్యాదు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 15 : కాలుష్య కారక పరిశ్రమలపై, ఆ పరిశ్రమలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని రసాయన వ్యర్థాలు మూసి జలాలలో, పరిసర ప్రాంతాలలో పారబోయకుండా నివారించాలని కోరుతూ రైతు గుమ్మి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత రైతులు బుధవారం సీఎంవో కార్యాలయం, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రెటరీ లకు ఫిర్యాదు చేశారు. శ్రీ జయ లాబరేటరీ పరిశ్రమ వద్ద గత నెల 10వ తేదీ, 23వ తేదీలలో శ్రీ జయ లాబరేటరీ పరిశ్రమలో అధికారులు తనిఖీలు నిర్వహించి, తనిఖీలను కంటిన్యూ చేయకుండా మధ్యలో 12 రోజులు సమయం ఇవ్వడం వల్ల పరిశ్రమ వారు చేసే కాలుష్యాన్ని గుర్తించకుండా ఉండుటకు పరిశ్రమకు సంబంధించిన రసాయన వ్యర్థాలు అన్నిటిని వాహనాల ద్వారా పరిశ్రమ నుండి బయటికి తరలించినారని, పరిశ్రమ యొక్క గేట్ రిజిస్టర్ ను, సీసీ టీవీ ఫుటేజ్ ను స్వాధీనం చేసుకొని తనిఖీ చేయాలని ఫిర్యాదుదారులు కోరినప్పటికీ, పరిశ్రమ వారు చేసే కాలుష్యానికి ఆధారాలు లేకుండా ఉండటం కొరకు, పరిశ్రమ యాజమాన్యంతో అవగాహన కుదుర్చుకున్న అధికారులు ఈరోజు వరకు ఆధారాలు సేకరించలేదు. అంతమ్మగూడెం గ్రామ పరిసరాలలో ఉన్న హాజేలో లాబరేటరీ, బృందావన్ లాబరేటరీ, కెమిక్ లాబరేటరీ, శ్రీ జయ లాబరేటరీ తదితర పరిశ్రమలు విపరీతంగా కాలుష్యానికి పాల్పడుతున్నారని, రెండు మాసాల క్రితం ఫిర్యాదు చేసినప్పటికీ కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ ఈ రోజు వరకు పరిశ్రమలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. బోరు బావులలోని నీటిలో ఎలక్ట్రికల్ కండక్టివిటీ 43వేలు, టీడీఎస్ 27 వేల పైగా పెరిగినప్పటికీ అధికారులు కాలుష్యాన్ని నియంత్రించడానికి చర్యలు తీసుకోవడం లేదు. కేవలం 6 నెలల కాలంలోనే రెండు పరిశ్రమల నుండి 100 కు పైగా ట్యాంకర్ల ద్వారా తరలించి వ్యర్థ రసాయనాలను మూసి పరివాహ ప్రాంతంలో వదిలేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. పిసిబి అధికారులు నిబంధనలు మేరకు రాష్ట్రంలో గల పరిశ్రమల లో ప్రతి సంవత్సరం సుమారు 60 వేలకు పైగా నమూనాలు సేకరించ వలసి ఉన్నప్పటికీ 10 శాతం కూడా సేకరించడం లేదు. తనిఖీకి వచ్చిన అధికారులకు ఒక పరిశ్రమ తనిఖీ చేయుటకు కనీసం నాలుగు నుండి 8 గంటల సమయం పడుతుంది, కానీ ఒకే అధికారి కేవలం ఒకే రోజులో నాలుగు ఐదు పరిశ్రమలలో తనిఖీలు నిర్వహించి వారి ఇష్ట రాజ్యాంగ నివేదికలు రాస్తున్నారు. రాష్ట్రంలో వేల సంఖ్యలో పరిశ్రమలు ఉన్నా అన్నింటిలో తనిఖీలు నిర్వహించుటకు కావలసిన సిబ్బంది పిసిబి కార్యాలయం నందు అందుబాటులో లేనప్పటికీ, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన, పీసీబీ కార్యాలయము కేవలం పరిశ్రమలకు అనుమతులు జారీ చేయడానికి మాత్రమే పరిమితమైంది. పరిశ్రమలలో సర్ప్రైజ్ ఇన్స్పెక్షన్ చేయాల్సిన అధికారులు యాజమాన్యం వారికి ముందస్తు సమాచారం ఇస్తూ నామమాత్రపు తనిఖీలు చేసి ఈ రోజు వరకు ఏ పరిశ్రమపై చర్యలు తీసుకోలేదు. పిసిబి అధికారులు తనిఖీలు సక్రమంగా నిర్వహించి, పారదర్శకంగా నివేదికలు రూపొందించి, పరిశ్రమలు చేయు కాలుష్యాన్ని అరికట్టినచో ఆరోగ్యం కొరకు ప్రజలు, ప్రభుత్వం చేసే ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. పరిశ్రమలపై చర్యలు తీసుకొనుటకు ఆధారాలు సేకరించుటలో భాగంగా లేబరేటరీ వారు ఇచ్చే నివేదికలు చాలా ముఖ్యమైనవి. ఈ లాబరేటరీ అధికారులు పరిశ్రమల యాజమాన్యాలతో కుదిరిన అవగాహన మేరకు తప్పుడు నివేదికలు ఇస్తున్నారు. వాయు కాలుష్యాన్ని గుర్తించుటకు గ్రామ సమీపంలో కంటిన్యూస్ ఆమ్బియెంట్ ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని కోరుతూ ఆయా శాఖల కార్యాలయాలలో వినతి పత్రాలు అందజేశారు.



## పడమటిపల్లిలో కరెంట్‌షాక్‌తో మేక మృతి

దేవరకొండ జనవరి 15 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం పడమటి పల్లి గ్రామానికి చెందిన దాసరి యాదయ్య మేకల మంద మేపుతుండగా విద్యుత్ వైర్లు తెగి పడటంతో 18000వేలు విలువ చేసే మేక కరెంట్ షాక్ తో మృతి కరెంట్ అధికారులు తెగిపడిన వైర్లు గమనించకపోవడంతో మేక మృతి చెందింది అని మేకల కాపరి ఆవేదన గురయ్యారు తెగిపడిన వైర్లు విద్యుత్ అధికారులు గమనించకపోవడం వలనే ప్రమాదం జరిగింది అని తనకు న్యాయం చేయాలనీ వేడుకున్నాడు మేకల కపారి ప్రమాదాన్ని గమనించి వెంటనే అధికారులకు తెలపడంతో ప్రమాదం తప్పింది.



## యాదాద్రి పవర్ స్టేషన్ నిర్మాణంలో భూముల కోల్పోయిన 133 మందికి మొదటగా ఉద్యోగాలు

మిర్యాలగూడ జనవరి 15:-( వార్త మిర్రర్) : దామరచర్ల యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో ఇళ్లు కోల్పోయిన వారి కుటుంబాలకు ఉద్యోగ నియామక పత్రాలు అందిం చనున్నారని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక సబ్ కలెక్టరేట్ ఛాంబర్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 133 మందికి తొలి విడతగా ఉద్యోగాలు రానున్నాయని, 17 ఉద్యోగాలకు కుటుంబ సభ్యుల నుండి అర్హత ఉన్న వారి పేర్లు రావాల్సి ఉందని ఆయన అన్నారు. భూములు కోల్పోయిన 525 కుటుంబాలలో 400 మంది స్పష్టమైన పత్రాలు సమర్పించారని వారికి అర్హతను బట్టి ఉద్యోగాలు రానున్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికైనా భూమి ఉన్న ధృవీకరణ పత్రాలు ఖచ్చితంగా అందజేస్తే ఉద్యోగాలు రానున్నాయని ఆయన తెలిపారు. ఉద్యోగాల విషయంలో కుటుంబాలు సమన్వయంతో పేర్లు ఇవ్వాలని కోరారు. సమావేశంలో డిఎఓ శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్ ఎన్. హరిబాబు ఉన్నారు.



## ప్రాజెక్టులు పూర్తి చేస్తారని ఈ ప్రభుత్వంపై నమ్మకం ఉన్నది
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 15 : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ప్రసాద్ హోటల్ లో సామాన్యుడిలా కాఫీ తాగుతూ విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం చేసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. ఈ ప్రభుత్వం ప్రాజెక్టుల పట్ల అనుకూలంగా ఉందని అసెంబ్లీ సమావేశాలలో ఈ నల్లగొండ జిల్లా లోని ప్రాజెక్టులకు 1800 కోట్లు ప్రకటించిన విషయం తెలిసిందేనని ఈ ప్రభుత్వము ప్రాజెక్టులను పూర్తి చేస్తారని నమ్మకం ఉందని ఆయన మాట్లాడారు. ఎదుల నుండి నక్కల గండి ప్రాజెక్టు ద్వారా కాలువలు పూర్తి చేసినట్లయితే ఈ ప్రాంతం ఫ్లోరోసిస్ పీడిత ప్రాంతాలకు ఉపశమనం కలుగుతుందని, దేవరకొండ మునుగోడు ప్రాంతాలు సస్యశ్యామలమవుతాయని ఆయన మాట్లాడారు. భవిష్యత్తులో కాంగ్రెస్తో పొత్తు ఉంటద అని జర్నలిస్టు అడగగా కాంగ్రెస్ నాయకుల పై ఆధారపడి ఉంటదని ఆయన బదులిచ్చారు. సిపిఐ పార్టీ శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి కు గ్రామములో సిపిఐ శాఖను ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ జాతీయ సమితి పిలుపునిచ్చిందని గుర్తు చేశారు. సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, సిపిఐ నాయకులు పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడత రామలింగం, టంగుటూరి రాములు, రెహమాన్, రొండి నరసింహ, తదితరులు ఉన్నారు.



## నంది అవార్డు అందుకున్న పూజ

మందమర్రి జనవరి 15: వార్త మిర్రర్ ప్రతినిధి : భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జన్నారం ఆదర్శ కళా సేవా సంస్థ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పట్టణంలోని మందమర్రి(వి) గ్రామానికి చెందిన ఆదివాసి నాయక్ పోడ్ సాంస్కృతిక కళాభివృద్ధి స్వచ్ఛంద సంస్థ సభ్యురాలు భూనేని పూజ నంది అవార్డు అందుకున్నారు. మంచిర్యాల జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో నంది అవార్డు అందించి ఘనంగా సన్మానించారు. ప్రముఖ సినీ గేయ రచయిత సింగర్ తెల్లం మురళి, మాగు దొర తెలంగాణ ధూంధాం సీనియర్ కళాకారుడు,రైటర్, సింగర్ నెర్నాల కిషోర్, తెలంగాణ ధూంధాం సీనియర్ గాయని అంతడుపుల రమాదేవి చేతుల మీదుగా నంది అవార్డు అందుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభను గుర్తించి అవార్డును అందజేశారు.కాగా అవార్డు గ్రహీత బూనేని పూజను గ్రామస్థులు,పట్టణ ప్రముఖులు అభినందించి మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.

# ఘనంగా మాయవతి జన్మదిన వేడుకలు





మందమర్రి జనవరి 15: వార్త మిర్రర్ ప్రతినిధి : బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయవతి జన్మదిన వేడుకలను చెన్నూరు పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్ లు హాజరై, పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, భారత దేశంలో అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కు నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా మాయావతి పని చేశారని అన్నారు.సీఎంగా ఎన్నో ప్రజా ఉపయోగ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. దేశవ్యాప్తంగా మాయవతి నాయకత్వంలో పార్టీ బలోపేతం అవుతుందని, కాంగ్రెస్, బీజేపీ లకు దీటుగా బీఎస్పీ జాతీయ స్థాయిలో తన సత్తా చాటుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ తన సత్తా చాటుతుందని తెలిపారు. నాయకులు చెన్నూరి రాజు, సుందిళ్ల అశోక్, సమ్మయ్య, రామిల్ల రాజేష్, వేముల వీరేందర్, శ్యామ్ లు పాల్గొన్నారు.

# తాటికోల్‌లో డాక్టర్ మన్మోహన్ స్మారక క్రికెట్ టోర్నమెంట్

## విజేతలకు కప్ ను అందజేసిన మాజీ సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్

## క్రీడలు యువతకు మరింత దోహదపడతాయి





దేవరకొండ జనవరి 15 వార్త మిర్రర్: క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందించడమే కాకుండా,క్రీడలు యువతకు మరింత దోహదపడతాయని వారి అనుకున్న లక్ష్యాలకు క్రీడలు తోడ్ప తపడతాయని రాష్ట్ర సర్పంచుల ఫోరం మహిళా అధ్యక్షురాలు టిటిసి ప్రచార కమిటీ కార్యనిర్వహణ సభ్యురాలు భారత్ జోడోయాత్రి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికోల్ మాజీ గ్రామ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ అన్నారు. దేవరకొండ మండలం తాటి కోల్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా భారత మాజీ ప్రధాని కీశే డాక్టర్ మన్మోహన్ సింగ్ స్మారకార్థం తాటి కోల్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంటును గ్రామ మాజీ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పబ్బు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ను గత మూడు రోజులుగా నిర్వహించారు. గవర్నమెంట్ లో భాగంగా గ్రామంలో యువత పది టీములుగా పాల్గొన్నారు. ఎంతో ఆసక్తిగా జరిగిన ఈ టోర్నమెంట్లో గ్రామానికి చెందిన టి. కె.ఎల్ వారియర్స్ విజేతగా నిలిచారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ , పబ్బు వెంకటేష్ గౌడ్ లు విజేతలుగా నిలిచిన వారికి ట్రోఫీతో పాటు 25,116/- రూపాయలను విజేతకు, రన్నర్ అప్ కు 12516/- రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అని ఆమె అన్నారు.పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జూలూరి గిరిబాబు జూలూరి అంజయ్య జూలూరి రాములు యాదయ్య గజ్జి ముత్యాలు చలమల సీనయ్య జట్టు సభ్యులు గ్రామ ప్రజలు పెద్దలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మహిళలు సంప్రదాయ ముగ్గుల పోటీలలో పాల్గొనడం సంతోషకరం

## ::: మాజీ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం, తాజ్పూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్-సంతోష దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల్లో అనేక మంది మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు, గ్రామీణ మహిళలు సహజంగా ఉన్న ప్రతిభను ప్రదర్శించి అందమైన రంగురంగుల ముగ్గులను వేశారు, మాజీ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మహిళలు సాంప్రదాయ ముగ్గుల పోటీల్లో పాల్గొనడం సంతోషమన్నారు, ముగ్గుల పోటీ నిర్వాహకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామ ప్రజల చైతన్యం కోసం అనేక కార్యక్రమాలు చేపడతానని తెలిపారు, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు, పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు ఒక చీరను అందించారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్- సంతోష దంపతులు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, పల్లెపాటి బాలమణి, గంజి సందీప్ కుమార్, వరిగంటి రమేష్ గౌడ్, బొమ్మరపు బాలరాజ్, ఎస్.కె యాకూబ్, ఎస్.కె హైమద్, గ్రామపంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్లు స్థానిక గ్రామ మహిళలు, మాజీ ప్రజాప్రతినిధు, తదితరులు పాల్గొన్నారు

# ఆరెస్సెస్ భావజాలంతో ప్రజల్లోకి వెళ్లడానికి బీఆర్ఎస్ యత్నం

మోహన్ భాగవత్ వ్యాఖ్యలు కూడా అందుకు నిదర్శనమని, స్వాతంత్ర్య పోరాటంతో వాళ్లకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. మోహన్ భాగవత్ ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపనతోనే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్య పోరాటాన్ని ఎవరైనా వక్రీకరిస్తే వారిపై చట్టపరమైన విచారణ చేయాలని, ఆ క్రమంలోనే మోహన్ భగవత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీని తను డిమాండ్ చేసినట్లు తెలిపారు. ప్రధాని మోదీ భాగవత్‌తో ఉన్నారా లేక దేశ స్వాతంత్ర్య సమరయోధుల వెంట ఉండి భాగవత్‌పై చర్యలు తీసుకుంటారా.. అనేది స్పష్టం చేయాలని రేవంత్ డిమాండ్ చేశారు. బీజేపీ నేతలు కాంగ్రెసపై తప్పుడు ఆరోపణలు చేస్తూ భాగవత్ వ్యాఖ్యలను తక్కువ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ వాళ్లు తప్పుడు ఆరోపణలు చేయడంలో ఉద్దండులని, అందుకే ఆ పార్టీని తాము భారతీయ ఝూటా పార్టీ అంటున్నామని రేవంత్ ఎద్దేవా చేశారు.

### 140 ఏళ్ల తర్వాత సొంత కార్యాలయం.. నిస్వార్థ సేవకు నిదర్శనం

భారత్‌ను బలమైన, శక్తివంతమైన దేశంగా మార్చేందుకు కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయం వేదికగా



ప్రణాళికలు రూపుదిద్దుకుంటాయని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యాలయం దేశ ప్రయోజనాలకు వేదిక కాబోతుందన్నారు. దేశంలోని దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మైనార్టీలు, బలహీనవర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం 140 ఏళ్లుగా కృషి చేస్తోన్న కాంగ్రెస్.. ఇన్నేళ్లకు సొంత కార్యాలయాన్ని నిర్మించుకుందన్నారు. అంటే కాంగ్రెస్ పార్టీ ఎంత నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసిందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. 40 ఏళ్ల కింద ఆవిర్భవించిన బీజేపీ, 140 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ ఆర్థిక స్థితిగతులను పరిశీలించినా ఇది అర్థం అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం దేశ ప్రజలకు పండుగ రోజని రేవంత్ అభిప్రాయపడ్డారు. కొత్త భవనంలోకి కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం మారడాన్ని చరిత్రాత్మక ఘట్టంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభివర్ణించారు. కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆయన కూడా పాల్గొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం, రాహుల్ గాంధీ ప్రధాని అవడం ఖాయమన్నారు. కాగా, పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ చీఫ్ మహేషగౌడ్, ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల, ఏఐసీసీ కోఆర్డినేటర్ కొప్పుల రాజు, ఎంపీలు మల్లు రవి, సురేష్ షెట్కార్, రఘువీర్‌రెడ్డి, పార్టీ నేతలు గిడుగు రుద్రరాజు, రఘువీరారెడ్డి, వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ ఆఫీసులపై దాడులు

తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ వాళ్లు పోలీసులతో కలిసి కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు చేశారని రేవంత్ అన్నారు. తాము ఆలా చేయడం లేదని చెప్పారు. బీఆర్ఎస్ నుంచి తాము నేర్చుకోవాల్సింది ఏమీ లేదన్నారు. ఎక్కడైనా, ఎవరిపైన అయినా దాడులు జరిగితే పోలీసులు చర్యలు చేపడతారని, శాంతి భద్రతల సమస్య తలెత్తితే పోలీసులు జోక్యం చేసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో చట్టం ప్రకారం పాలనను కొనసాగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని స్పష్టం చేశారు. ఎక్కడైనా తప్పు జరిగితే దానిని సరిదిద్దుకొంటున్నామని చెప్పారు.

### నేడు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ భేటీ

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి గురువారం పలువురు కేంద్ర మంత్రులతో సమావేశం కానున్నారు. కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌తోపాటు ఇతర మంత్రులతో భేటీ అయ్యే అవకాశం ఉంది.



## ఉషోదయయూత్ ఆధ్వర్యంలో గాలిపటాల పోటీలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 15 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ లో మకర సంక్రాంతి సందర్భంగా చిన్నారులకు గాలిపటాలు, పరుగు పందాలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో గెలిచిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అనుమల్ల రాజ్ కుమార్ మాట్లాడుతూ పతంగులు క్రీడా మైదానంలోనే ఎగరవేయాలి. ఎట్టి పరిస్థితుల్లో బాల్కనీ మీద గోడల మీద నిల్చోని ఎగర వేయరాదు. పతంగులు ఎగర వేసేటప్పుడు తల్లిదండ్రులు అందుబాటులో ఉండి చిన్నారులు పతంగులు ఎగరవేసేటప్పుడు గమనిస్తూ ఉండాలి. ఆటలు ఆడడం వల్ల శారీరకంగా, మానసికంగా, ఉల్లాసంగా ఉండి మనో స్థైర్యం పెంపొందుతుంది. మన నిజ జీవితంలో ఆటలకు ప్రతిరోజు గంట సమయం కేటాయించడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. ఎలాంటి ఒత్తిడినైనా తట్టుకునే శక్తి ఉంటుంది అని అన్నారు.



## అన్నపూర్ణేశ్వరి ఆశ్రమంలో శివ స్వాములకు అన్న ప్రసాద వితరణ

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 15:(వార్తమిర్రర్): నారాయణపూర్ మండల కేంద్రంలోని అన్నపూర్ణేశ్వరి ఆశ్రమంలో, శ్రీ శంకరానంద స్వామి ఆధ్వర్యంలో తేరేట్ పెల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి సైదులు, ధనలక్ష్మి, ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం, శివ మాల స్వాములకు అన్నప్రసాదవితరణ చేసినారు, ఈ కార్యక్రమంలో శ్రీ శంకరనంద స్వామి, పున్న సాయి, చిలువేరు జంగయ్య,పొట్ట మైసయ్య, కృష్ణ, మధు రమేష్, శివ, చందు, ప్రణయ్, కిరణ్, శివ స్వాములు శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు



## ఆర్.ఎస్.కె ఫౌండేషన్ వారి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో (ర్యాకల శ్రీనివాస్ కురుమ ఫౌండేషన్) ఆర్ ఎస్ కె టీం వారు 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ని తమ నేత బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, డా, ర్యాకల శ్రీనివాస్ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా డా, ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ తన మీద ఉన్న అభిమానంతో తాను చేసిన సేవా కార్యక్రమాల చిత్రమాలికలతో క్యాలెండర్ ముద్రించి తన చేత క్యాలెండర్ ఆవిష్కరణ చేయించిన, నా మిత్రులకు నా అభిమానులకు పేరు పేరునా ధన్యవాదాలు అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ కె టీం సభ్యులు పాల్గొన్నారు



## రైతులకు ప్రధాని నరేంద్ర మోడీ మరిచిపోలేని బహుమతి

### నిజామాబాద్ కేంద్రంగా,జాతీయ పసుపు బోర్డు ప్రారంభం

### మాట నిలపెట్టుకున్న నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్

### ప్రధాని, ఎంపీ ఫోటోలకు పాలాభిషేకం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 15 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద బిజెపి రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో, మండలం లోని రామాజీపేట, ఆలూరు, మహితపూర్, అల్లీపూర్, కిష్టంపేట లో మంగళవారం రోజు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, మరియు ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ కు కేంద్ర ప్రభుత్వం విలువైన కానుక అందించిందని, నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని రైతుల చిరకాల కోరిక ఎంపీ అర్వింద్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ మరియు ఎంపీ అర్వింద్ లకు, బిజెపి నాయకులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు అనేక అవకాశాలు రానున్నాయని, రైతులు లాభసాటి ధరకు పసుపును అమ్ముకోవడానికి వీలుంటుందని, పసుపు ప్రాసెసింగ్, ఎగుమతుల ప్రోత్సాహం, నూతన టెక్నాలజీలను ఉపయోగించి పంటల ఉత్పత్తి పెంచడం వంటి అంశాలపై రైతులకు మరింత అవగాహన కలుగుతుందని అన్నారు. జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా ఎన్నికైన పల్లె గంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శివనామ సంకీర్తనతో మారు మ్రోగనున్న.. హర హర ఆలయాలు

### మహాశివరాత్రి సందర్భముగా...
### శివరాత్రికి 41 రోజుల ముందుగా శివదీక్షలు....



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 15 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామములో గల శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయంలో (శివాలయం) లో ప్రతి సంవత్సరం ... మహా శివరాత్రి సందర్భముగా 41 రోజుల ముందు నుండి శివ దీక్షలు తీసుకోవడం ఆనవాయితీగా వస్తుంది.... గ్రామములో గల శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయం.. పునః ప్రతిష్ట జరిగిన సంవత్సరం నుండి శివ భక్తులు అందరు శివ దీక్షను స్వీకరించి... 41 రోజులు మండల కాలం ఎంతో భక్తి శ్రద్ధలతో శివ దీక్ష స్వాములు శివా రాధనలో నిమగ్నమై సకల చర చర జీవారసులకు సృష్టి కర్త అయిన హర హర మహాదేవుని స్మరిస్తూ... 41 రోజులు ఓం... నమః శివాయ అనే పంచాక్షరీ మంత్రాన్ని పఠిస్తూ... నిత్యా భజన కార్యక్రమంలో భగవాన్ నామ స్మరణ శివనామ స్మరణాన్ని జపిస్తూ... ముక్కంటి ఈశుని కరుణ కటాక్షం పొందుటకై... శివ నామ స్మరణ నే ఏకైక మార్గం అని.. భక్తుల ప్రాగడా సంకల్పం... దాదాపు గా గత 22 సంవత్సరం ల నుండి భక్తులు శివ దీక్ష ను స్వీకరిస్తున్నారని శివదీక్ష ప్రారంభ గురు స్వామి వైదిక పురోహితులు అంగడి మఠం భువనేశ్వర్ గురు స్వామి మరియు ఆలయ అర్చకులు గురు లింగు మఠం విక్రమ్ స్వామి మాట్లాడుతూ... దీక్ష లు అన్నింటిలో ప్రాచీనమైన దీక్ష శివ దీక్ష అని... ఆనాడు శ్రీరాముడు సైతము శివ దీక్ష స్వీకరించినట్లు ఆధారములు కలవు అని ...తెలుపుచు... ఇట్టి శివదీక్ష తీసుకొన్న స్వాములు అందరికి... ప్రతి సంవత్సరం 41 రోజులు గాను స్వాములు అందరికి, భిక్ష మరియు అల్పాభిక్ష ను శివదీక్ష అన్న దాన వెల్ఫేర్ సొసైటి ఏర్పరిచి అట్టి సొసైటి ద్వారా ప్రతి నిత్యం స్వాములు అందరికి భిక్ష, ఆల్పాభిక్ష ను ఏర్పాటు చేయడం జరిగినది అని గత 15 సం.. ల నుండి ఇట్టి కార్యక్రమము కొనసాగుతోంది అని శివదీక్ష అన్నదాన వెల్ఫేర్ సొసైటి అధ్యక్ష, కార్యదర్శి అయిన చిట్యాల భూమయ్య, నామని లక్ష్మినర్సయ్య గార్లు తెలిపారు... ఇట్టి కార్యక్రమంలో శివ స్వాముల అన్న దాన ట్రస్టు కార్యవర్గం సభ్యులు డా.మోర గణేష్, మండ రాజిరెడ్డి, యాదవ నేని రాజలింగం, బండారు ముత్తయ్య, నామని శేఖర్, గోడ్డండ్ల శ్రీనివాస్ మరియు హనుమాన్ భజన మండలి సభ్యులు అందరూ పాల్గొన్నారు. ఓం.. నమః శివాయ... శివాయ నమః....

# బిజెపి మండల ఉపాధ్యక్షులు బీఆర్ఎస్‌లో చేరిక

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దశరథ్ నాయక్



కల్వకుర్తి కడ్తాల్ జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:- కడ్తాల్ మండలంలో సరియాతో పాటు బూత్ కమిటీ అధ్యక్షుడు వినోద్ హిరా నాయక్ కిరణ్ లతోపాటు దాదాపు 10 మంది బిజెపి నాయకులు పార్టీ లో చేరారు వారిని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు,కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో లేకున్నా బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు విశ్వాసం నమ్మకం ఉందని అందుకే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా ఏదో చూపిస్తామని తెలిపారు. మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ శ్వేతా భూనాథ్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు రమణ నాయకులు రమేష్ శ్రీను సోమ్లా దశరథ్ పత్తి శ్రీను దేవా రాజు కిరణ్ నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు
# రాష్ట్ర సమగ్ర అభివృద్ధికై ప్రజా పోరాటాలకు పిలుపు

## సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి
## నల్లగొండలో సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ




నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్) : సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికై ప్రజా పోరాటాలకు పిలుపు అని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. జనవరి 25-28, సంగారెడ్డి పట్టణంలో జరగనున్నసిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల పోస్టులను నల్లగొండ పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్లో బుధవారం ఆ పార్టీ శ్రేణుల తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉద్యమాల దిక్సూచి, పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుక సిపిఐ (యం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు. 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయని పేర్కొన్నారు. 25న ప్రజాప్రదర్శన బహిరంగ సభ సంగారెడ్డి లోని పీఎస్ఆర్ గ్రౌండ్స్ లో ఉంటుందని, పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎక్కడైనాప్రజలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నా అక్కడ, ఆ ప్రజల పక్షాన నికరంగా నిలబడే పోరుకెరటం సీపీఎం అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచినా ప్రజల సమస్యలు మాత్రం తీరలేదు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి జిల్లాలో ఉన్న డిండి ఎత్తిపోతలు నక్కలపల్లి గండి, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి సుమారు నాలుగు లక్షల ఎకరాలకు నీరు ఇచ్చే ప్రాజెక్టులను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొలువులురాక నిరుద్యోగ యువత ఎదురుచూపులు చూస్తోంది. కూలీలు, అసంఘటితరంగ కార్మికుల బతుకులు దయనీయంగా ఉన్నాయి. కౌలు రైతులను గుర్తించడానికి ప్రభుత్వం సిద్ధపడలేదు. వృత్తిదారులు సమస్యల ఊబిలో కూరుకుపోయినారు, ఒక్కరేమిటి అన్ని రంగాల ప్రజలు సంక్షోభంలో ఉన్నారు.నిరంకుశంగా పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరస్కరించి ఆరు గ్యారెంటీలు, అనేక వాగ్దానాలు నమ్మి ప్రజలుకాంగ్రెసు ను గెలిపిస్తే, ప్రభుత్వం మారింది తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదు అని రంగారెడ్డి అన్నారు. పేదలు తలదాచుకోడానికి జానెడు జాగా లేక అల్లాడిపోతుంటే ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేసింది సిపిఎం. నేటికీ అనేక జిల్లాల్లో పోరాడుతున్నది. భూపోరాటం నడిపింది. ప్రభుత్వ భూములను పేదలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని నిలదీసింది. నిర్వాసితులకు అండగా నిలిచింది. లగచర్లలో ప్రజల పక్షాన నిలిచి విజయం సాధించింది. గిరిజనులకు వెన్నుదన్నుగా నిలిచింది. పోడు సాగుదారు హక్కు పత్రాల సాధన పోరాటంలో అగ్రభాగాన నిలిచింది. ఆదివాసీల అటవీహక్కులకై పోరాటం చేసింది. కార్మిక హక్కులరక్షణ కోసం, రైతాంగానికి ఇచ్చిన హామీల అమలు కోసం, అందరికీ ఉచిత ఆరోగ్యాన్ని అందించి ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం కోసం, వ్యవసాయ కూలీల, అసంఘటితరంగ కార్మికుల కనీస వేతన చట్టాల అమలు కోసం, ప్రజలను సమీకరించి ఉద్యమాల సారధిగా సిపిఐఎం నిలబడింది. ప్రస్తుత ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు చేస్తామని ప్రకటించి సంవత్సరకాలం పూర్తి చేసుకుంది. ఇచ్చిన హామీ ప్రకారం ప్రాజెక్టును పూర్తి చేయాలని జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా డిండి ప్రాజెక్టుకు డిపిఆర్ అమలు చేస్తూ పట్టించింది. సిపిఐఎం పోరాట ఫలితంగా నేడు డిండి ప్రాజెక్టు పనులు ప్రారంభమవుతున్నాయని వెంటనే పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. డిండి ప్రాజెక్టు ద్వారా మహబూబ్నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల ఆయకట్టుకు లాభం జరుగుతుందని పేర్కొన్నారు. డిండి ప్రాజెక్టుకు డిపిఆర్ ఆమోదించడం పట్ల సిపిఐఎం హర్షం వ్యక్తం చేస్తుందని చెప్పారు. మూసి ఆయకట్టు సుమారు 70 వేల నుంచి లక్ష ఎకరాలు ఉంటుందని ప్రభుత్వం మూసి ప్రాజెక్టుకు బడ్జెట్ కేటాయింపులు చేస్తామని మురికిని తొలగించి మంచినీటిని అందిస్తామని ప్రకటించడం పట్ల స్వాగతిస్తున్నామని చెప్పారు. నల్లగొండ జిల్లాలో విషపు నీటిని ప్రారదోలి, గోదావరి, కృష్ణ జలాలతో మూసీ నదిని అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రకటించిన విధంగా డిపిఆర్ ను సిద్ధం చేసి నిధులు కేటాయించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు. సిపిఐఎం ప్రజా ఉద్యమాల అనంతరం ప్రభుత్వం స్పందించి గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను కేటాయిస్తామన్నారు. వెంటనే అర్హులైన లబ్ధిదారులకు గుర్తించి ఇళ్లను కేటాయించి లబ్ధిదారులకు ఇండ్లలోకి పంపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేద బడుగు బలహీన వర్గాలకు ఇంటి నిర్మాణాలు చేపట్టి ఇస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఇంటి నిర్మాణం చేస్తామని ప్రకటించారు. ఆ దిశలో మొదటగా స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం చేసి ఇస్తామని చెబుతున్నారు, స్థలం లేని పేదల ను సైతం గుర్తించి వెంటనే స్థలాలను కేటాయించి ఇంటి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎన్నికల్లో వచ్చిన 6 గ్యారంటీ స్కీములను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు.రైతు రుణమాఫీ రాష్ట్రంలో 42 లక్షల రైతులకు చేస్తామన్నారు. ఇప్పటికీ కేవలం 22 లక్షల రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని చెప్పారు. మిగిలిన రైతులందరికీ వెంటనే నిధులు కేటాయించి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. 400 కోట్లు మంజూరు చేసినట్లు చెబుతున్నప్పటికీ ఎక్కడ అమలు జరిగినట్లు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మయా భరోసా పథకం ద్వారా భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు ఇప్పుడు ఉపాధి హామీలో 20 రోజులు పని చేసిన వారికే ఇస్తామని నిబంధనలు పెడుతున్నారు భూమిలేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని ఆయన కోరారు.కేంద్రంలో మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాలను నయా ఉదారవాద విధానాలను చాలా వేగవంతంగా అమలు చేస్తుంది కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్నది అంబానీ ఆ దానిలో సర్కార్గా మోడీ సర్కార్ మారింది ఇందులో భాగమే ఆదాని లంచాల బాగోతం ప్రజల్ని ఇక్కట్ల పాలు చేస్తూ అసమానతలు పెంచుతుంది పెట్రోల్ డీజిల్ గ్యాస్ రోజువారి వాడుకునే సరుకుల ధరలు విపరీతంగా పెంచి బతకలేని దుర్భర స్థితిలోకి ప్రజలు నట్టేస్తున్నది మన మూలుగాలను పీల్చి కార్పొరేట్లు బలిసేలా చేస్తున్నది.ప్రజలను అభద్రతలోకి నెట్టివేసింది. వికసిత భారత్ అంటూ అందమైన పదాలు చెబుతూప్రజలను సమస్యల ఊబిల్లో ముంచేస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు దోచి పెడుతున్నది. అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో దేశాన్ని పాలకులు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు .మీడియానుచెప్పు చేతల్లో పెట్టుకొని ప్రజల సమస్యలు చర్చనీయాంశం కాకుండా చేస్తున్నది. అందుకే మన సమస్యలుపరిష్కరించబడాలంటే ఉద్యమాలు, పోరాటాలే మార్గం అని అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజాసమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు..అన్ని వర్గాల ప్రజల్లో క్రమంగా అసంతృప్తి పెరుగుతున్నదని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో ఒకటి రెండు అమలుచేసి మిగతా సమస్యల గురించి మీనమేషాలు లెక్కిస్తున్నదని విమర్శించారు రైతులు, కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో తాత్సారం చేస్తున్నది. 'ఆర్థిక విధానాల్లో మాత్రం బిజేపి, కాంగ్రెస్ పార్టీలకు తేడా కనపడటంలేదు. మతోన్మాదంపై అవకాశవాద వైఖరితో ఉంటున్నది. కేంద్ర వివక్షపై గానీ, బిజెపి విభజన రాజకీయాలపై గానీ మెతకగా. వ్యవహరిస్తున్నది. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పరస్పరం ఆరోపణలు, ప్రత్యారోపణలు తప్ప,ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్న బీజేపీ ప్రమాదాన్ని విస్మరిస్తున్నారు. విద్యార్థి, యువజన, మహిళ, వృత్తిదారులు, వ్యవసాయ కూలీలు, రైతులు, అసంఘటితరంగ కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులు, మహిళలు, మైనారిటీలు అన్ని రంగాల ప్రజల సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలకు సారధ్యం వహించి సిపిఐ(యం) నడుపుతున్నది. ప్రజల మధ్య సామరస్యపూరిత వాతావరణాన్నిదెబ్బతీసే మతోన్మాదంపై నికరంగా పోరు సలుపుతున్నదని, లౌకిక ప్రజాస్వామ్య భారతం కోసం పాటుపడుతున్నదని అన్నారు ప్రజలు, ప్రజాతంత్రవాదులు, లౌకిక వాదులు, మేధావులు ప్రతి ఒక్కరు సిపిఐ(యం) పార్టీకి చేదోడుగా నిలుస్తూ లౌకిక ప్రజాస్వామిక విలువల రక్షణకు పాటుపడాలని ప్రజా ఉద్యమాలకు అండగా నిలవాలని ఆయన కోరారు. . దేశ, రాష్ట్ర, ఆర్థిక, రాజకీయ, సామాజిక సమస్యలను చర్చించిరాబోయేకాలంలో నిర్వహించబోయే ఉద్యమాలు, పోరాటాలకు ప్రణాళిక రూపొందించుకోవడానికి రాష్ట్రమహాసభలను నిర్వహిస్తున్నది. రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా నిలవనున్న ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం, పాలడుగు నాగార్జున , వి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళి, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

### ఆర్.యు.పి.పి.టి రాష్ట్ర శాఖ
### సహాధ్యక్షులుగా వేల్పుల స్వామి యాదవ్ ఎన్నిక



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 15 : రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్ర శాఖ సహాధ్యక్షులుగా వేల్పుల స్వామి యాదవ్ ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యం.డి అబ్దుల్లా, క్రాంతి కృష్ణ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల-12 న జరిగిన నూతన రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక సమావేశంలో జగిత్యాల జిల్లా రాయికల్ మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇటిక్యాల లో పని చేస్తున్న వేల్పుల స్వామి యాదవ్ రాష్ట్ర శాఖ సహాధ్యక్షులుగా ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాధ్యక్షులు గా ఎన్నికైన వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ సంఘ పటిష్ఠతకు కృషి చేస్తానని, 1/2005 ఆక్ట్ రద్దు చేసి భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి నోషనల్ గానైనా సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని, 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించాలని, ప్రాథమిక పాఠశాల ల్లో హిందీని ప్రవేశపెట్టి తెలుగు హిందీ పండితులను నియమించాలని అన్నారు. సహాధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.




### ఈనెల 24న జగిత్యాలకు మంద కృష్ణమాదిగ రాక

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 15 : జగిత్యాల జిల్లా రాయికల్ మండల పరిధిలోని కిష్టంపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల ఆధ్వర్యంలో గ్రామ నాయకులతో సమావేశమయ్యారు. అనంతరం వేణు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు అణగారిన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ సారథ్యంలో వేల గొంతులు లక్ష దప్పులతో హైదరాబాద్ మహానగరంలో ఫిబ్రవరి 7న భారీ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఈనెల 24న జగిత్యాల జిల్లా కేంద్రంలో సన్నాహక ప్రదర్శన సభ నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథిగా మంద కృష్ణమాదిగ రానున్నారని ప్రతి గ్రామం నుండి దప్పు కళాకారులు, మాదిగ మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మారంపెల్లి గంగారెడ్డి, నల్ల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



### సతీష్ రెడ్డికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు
### అందజేసిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్‌గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఎన్ ఎన్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో మ్యాన్ ఆఫ ది మ్యాచ్ అవార్డును క్రీడాకారుడు సతీష్ రెడ్డికి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ అందజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తూ క్రీడ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించొచ్చని తెలిపారు, ఈ కార్యక్రమంలో నీళ్ల లింగస్వామి గౌడ్, నీళ్ల శ్రీధర్ గౌడ్, దోనూరి జైపాల్ రెడ్డి, తెలంగాణ బిక్షం, పాశం రాము, వెంపాటి రాజేష్, ఉప్పల రమేష్, మల్లపల్లి రంగారెడ్డి మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు



### క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

కల్వకుర్తి జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామాల్లో సంక్రాంతి పర్వదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కేంచ అంజనేయులు యువకులకు కబడ్డీ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఇందులో విజయం సాధించింది వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కెంచ. ఆంజనేయులు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని యువకులలో ఉన్న నైపుణ్యాన్ని వెలిక్కి తీయడానికి క్రీడలు ముఖ్యపాత్రను పోషిస్తాయని, అన్నారు. అదే విధంగా మాజీ ఉప సర్పంచ్ ఖాజా మాట్లాడుతూ యువకులకు,విద్యార్థులకు క్రీడలు మానసిక,శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరికి వ్యాయామం చాలా అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో జీడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు,మాజీ ఉప సర్పంచ్ ఖాజా, ఎ.శివ, కె.శేఖర్,జి.బందిగయ్య నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



### వైభవంగా
### శ్రీ చెన్నకేశవ స్వామికి గండ దీపోత్సవం

కల్వకుర్తి జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:- నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం ఎలికట్ట గ్రామంలో సంక్రాంతి పర్వదినాన గ్రామ ప్రజలు శ్రీ చెన్నకేశవ స్వామి కి గండ దీపోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవంలో ప్రతి ఒక్కరూ చిన్న పెద్ద అనే బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు ఉపవాసంతో భక్తిశ్రద్ధలతో స్వామి వారికి గండ దీపం వెలిగిస్తారు. ఈ ఉత్సవంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బలగం కురుమూర్తి, బలగం కేశవులు, కంఠం కృష్ణ, మదే తిరుపతి,మదే రామకృష్ణ, గ్రామ ప్రజలు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు